క్లుప్తంగా

డాక్టర్ రమామహేశ్వరికి అభినందనలు



కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసా ప్రత్రం అందుకుంటున్న డాక్టర్ రమామహేశ్వరి

భీమవరం(ప్రకాశం చౌక్) : భీమవరం ప్రభుత్వ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ విభాగంలో పనిచేస్తూ ఎక్కువ కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసినందుకుగాను డాక్టర్ బండారు రమామహేశ్వరిని వైద్య ఆరోగ్య శాఖ అభినందనలు తెలిపింది. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా డాక్టర్ రమామహేశ్వరిని కలెక్టర్ ప్రశాంతి, డీఎంహెచ్‌వో డి.మహేశ్వరరావు, పలువురు వైద్యులు అభినందించారు.

ఆకివీడు: అధిక జనాభా అనర్థదాయకమని ప్రిన్సిపాల్ కే.సుజాత అన్నారు. దుంపగడప గ్రామంలోని వీవీ.గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జనాభా దినోత్సవం మంగళవారం జరిగింది. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జనాభా పెరుగుదలను అరికట్టాలన్నారు.

భీమవరం అర్బన్ : ఒకరు లేక ఇద్దరు పిల్లలు ఉంటే ఆ కుటుంబం సంతోషంగా చింత లేకుండా సాగిపోతుందని పీహెచ్‌సీ వైద్యాధికారిని డాక్టర్ అరుణకుమారి అన్నారు. తుందుర్రులో పీహెచ్‌సీలో మంగళవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా గ్రామస్తులకు కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించారు.

దరఖాస్తుల ఆహ్వానం

ఉండి: జిల్లాలోని రెండు ప్రభుత్వ, 16 ప్రైవేటు ఐటీఐల్లో 2023–24 విద్యా సంవత్సరానికి గాను మిగిలిన సీట్లకు రెండవ దశ ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐటీఐ జిల్లా కన్వీనర్ శ్రీనివాసరాజు మంగళవారం తెలిపారు.ఈ నెల 12వ తేదీ నుంచి 31వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో ఐటీఐ డాట్ ఏపీ డాట్ జీవోవీ అనే వైబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. వివరాల ఎన్నార్పీ అగ్రహారంలోని ప్రభుత్వ ఐటీఐలో లేదా 08816 297093 నంబర్‌లో సంప్రదించాలని ఆయన సూచించారు.

కేంద్రం విరమించుకోవాలి

సాక్షి, భీమవరం : ఒకే దేశం ఒకే చట్టం పేరుతో దేశంలో ఉమ్మడి పౌరస్మృతిని తెచ్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని దళిత జేఏసీ రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. భీమవరం పట్టణం 11వ వార్డులోని రాజ్ ట్రస్ట్ కార్యాలయంలో మంగళవారం భీమవరం దళిత జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో దళిత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గంటా సుందరకుమార్, సీపీఎం జిల్లా కార్యదర్శి బి బలరామ్, సీపీఐ కార్యదర్శి కోనాల భీమారావు తదితరులు మాట్లాడారు. దేశంలో సోదర భావంతో జీవిస్తున్న వివిధ కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి అల్లర్లు సృష్టించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు.

ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో ఐఈఎల్‌టీఎస్ పరీక్షా కేంద్రం

సాక్షి, భీమవరం : విదేశాలలో ఉన్నత విద్యకు వెళ్లే విద్యార్థుల కోసం ఇంగ్లిష్ భాషా పరిజ్ఞానంపై నిర్వహించే అంతర్జాతీయ ఇంగ్లిష్ భాష పరిజ్ఞానంపై పరీక్ష (ఐఈఎల్‌టీఎస్) నిర్వహించడానికి ఐడీపీ సంస్థ భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేసిందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత్‌వర్మ చెప్పారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం కళాశాలలో ఆయన ఆవిష్కరించారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఈ కళాశాలలోనే ఇంగ్లిష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ కూడా అందిస్తారన్నారు. కళాశాల ఇంగ్లిష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ హెడ్ బీహెచ్‌వీఎస్ లక్ష్మీ మాట్లాడుతూ తమ కళాశాల పరీక్షా కేంద్రంలో సెప్టెంబర్ 1 , 2 తేదీల్లో ఐడీపీ సంస్థ పరీక్షలు నిర్వహించనుందని ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

సాక్షి, భీమవరం : అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని జిల్లా రెవెన్యూ అధికారిణి కె.కృష్ణవేణి, ఐసీడీఎస్ పీడీ బి.సుజాత రాణి హామీ ఇచ్చారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీలు భీమవరంలో చేపట్టిన 36 గంటల ధర్నా అనంతరం కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించారు. అనంతరం తమ సమస్యలతో కూడి వినతిప్రతాన్ని డీఆర్‌వో, ఐసీడీఎస్ పీడీలకు అందచేశారు.

హైటెన్షన్ విద్యుత్ లైను ఏర్పాటుపై అభ్యంతరం

కాళ్ల: చేపల చెరువులకు ఏర్పాటు చేస్తున్న హైటెన్షన్ విద్యుత్తు లైను తమ ఇళ్లపై నుంచి ఏర్పాటు చేయడంపై కాళ్ల గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. విద్యుత్ లైనుకోసం స్తంభాలు ఏర్పాటు చేస్తున్న పనులను మంగళవారం స్థానిక ఎంపీటీసీ పాపోలు సత్యవతితో పాటు పలువురు స్థానికులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీటీసీతో పాటు పలువురు మాట్లాడుతూ ఇళ్లపై నుంచి అధిక వోల్టేజ్ ఉన్న విద్యుత్ తీగలు వెళితే తమ ప్రాంతంలో ఆస్తి, ప్రాణ నష్టాలు జరిగే అవకాశముందని భయపడుతున్నారు. దీనిపై విద్యుత్ శాఖాధికారులు స్పందించి తమ నివాసిత ప్రాంతాల్లో వేస్తున్న హైటెన్షన్ విద్యుత్ తీగల పనులను వెంటనే నిలిపివేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

పవన్ కళ్యాణ్ వాల్‌పోస్టర్ల దహనం

- మండల వ్యాప్తంగా ఉండికి తరలివచ్చిన వలంటీర్లు
- ఉండి పోలీస్‌స్టేషన్‌లో పవన్‌కళ్యాణ్‌పై ఫిర్యాదు



ఉండి: పోలీస్‌స్టేషన్‌లో పవన్‌పై ఫిర్యాదు చేస్తున్న వలంటీర్లు



పాలకోడేరు:గొరగనమూడిలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేస్తున్న వలంటీర్లు

ఉండి: వలంటీర్లపై జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలకు ఉండి నియోజకవర్గ వలంటీర్లు తీవ్ర నిరశన వ్యక్తం చేశారు. మంగళవారం ఉండి, పాలకోడేరు, కాళ్ల, ఆకివీడు మండలాల నుంచి వలంటీర్లు భారీగా తరలి వచ్చారు. పవన్ వ్యాఖ్యలపై తీవ్ర నిరశన వ్యక్తం చేస్తూ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కులమతాలకు అతీతంగా సేవలు అందిస్తోన్న వలంటీర్లపై అక్రోశంతో వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని విమర్శించారు. అనంతరం పవన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. పవన్ డౌన్ డైన్ అంటూ నినదించారు. అనంతరం ఉండి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లకు సంఘీభావంగా వైఎస్సార్‌సీపీ నాయకులు నిలిచారు.

పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలను నిరసిస్తూ వలంటీర్లు ప్రదర్శన

పాలకోడేరు: జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తమపై పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పాలకోడేరు మండలంలోని వలంటీర్లు ముక్త కంఠంతో ఖండించారు. ఈ మేరకు పెద్ద ఎత్తున వారంతా విస్సాకోడేరులో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూపతి రాజు చంటి రాజు, సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ లు పెన్మత్స శ్రీనివాసరాజు, చెల్లబోయిన పాపారావు, సామంతపూడి మారాజు, గెడ్డం జోషి ఎంపీటీసీలు బొల్లం గాంధీ, లక్ష్మీపతి, కోఆప్షన్ సభ్యురాలు, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, డాక్టర్ డి ఆర్ స్వర్ణలత, పిరిచి కీట్స్, భూపతి రాజు వంశీ కృష్ణంరాజు, జంగం సూరిబాబు, చింతపల్లి వెంకటనారాయణ, కడలి సుబ్రహ్మణ్యం, వైస్ ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, అంగరాజు సత్తిబాబు, వేగి రమణ, పాలా చిన్న, జె ఎస్ మండల కన్వీనర్ పాలా రాధాకృష్ణ,పెద్ద ఎత్తున వలంటీర్లు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ క్షమాపణ చెప్పాలి

కాళ్ల: నిస్వార్థంగా ప్రజలకు సేవలందిస్తున్న వలంటీర్ వ్యవస్థను నీచంగా మాట్లాడిన జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ వాలంటీర్లకు క్షమాపణ చెప్పాలని కాళ్ల మండల వలంటీర్లు డిమాండ్ చేశారు. కాళ్ల మండలం పెదఅమిరం గ్రామంలో పెద అమీరం, కోపల్లే, ఎల్ ఎన్ పురం గ్రామలకు చెందిన వలంటీర్లు పవన్ కల్యాణ్ వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళవారం రాష్ట్రీయ రహదారిపై నిరసన కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా మండలంలోని జక్కరం, కాళ్ళ గ్రామాల్లో నిరసనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వాలంటీర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పవన్ వ్యాఖ్యలకు నిరసన తెలిపిన వలంటీర్లు

ఆకివీడు:వలంటీర్లపై సంఘ వ్యతిరేక వ్యాఖ్యలు చేసి, ఆత్మగౌరవానికి తీవ్ర భంగం కల్గించిన పవన్ కల్యాణ తక్షణం క్షమాపణ చెప్పాలని వలంటీర్లు రెండవ రోజు మంగళవారం నిరసనలు వ్యక్తం చేశారు. మండలంలోని దుంపగడప, చెరుకుమిల్లి గ్రామాల్లో వలంటీర్లు నినాదాలు చేసి, ఆందోళన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఎస్ఎస్ కన్వీనర్ పుప్పాల పండు, సైదాల సూర్యనారాయణ, నందమూరి ప్రకాశం, మద్దా సురేష్, కొట్టు మాణిక్యాల రావు, కుర్రెళ్ల పౌలు, కోయ అయ్యన్న, వలంటీర్లు పాల్గొన్నారు.



పాలకోడేరు: పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మను చెప్పుతో కొడుతున్న వలంటీర్లు



కాళ్ల: రాష్ట్రీయ రహదారిపై పవన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న వలంటీర్లు



ఆకివీడు:దుంపగడపలో నిరసన తెలుపుతున్న వలంటీర్లు

ప్రాణాలకు తెగించి సేవ చేశాం



నా క్లస్టర్ పరిధిలో కరోనా సమయంలో ఇంటింటికి తిరిగి ప్రతి వారం ఫీవర్ సర్వే చేసేవాళ్లం. నా క్లస్టర్‌లోకి ఒకరికి కరోనా వస్తే వాళ్లింటికి ఎవరూ వెళ్లేవారు కాదు. నేను వారికి నిత్యావసర వస్తువులు, కరోనాకు సంబంధించి మందులు ఇంటికి వెళ్లి అందించేదాన్ని. అలాగే నాలుగు నెలల క్రితం నా క్లస్టర్‌లోని దాసరి వెంకటేశ్వరరావు వికలాంగుడు రోడ్డు ప్రమాదానికి గురై ఏలూరు ఆస్పత్రిలో చికిత్స పొందుతుంటే ఏలూరు వెళ్లి అతనికి పింఛన్ ఇచ్చాను. మా వలంటీర్లకు ప్రభుత్వ పథకాలు అందించి వారి కళ్లలో ఆనందం చూడటమే మాకు తెలుసు.

– మద్దా భారతి, వలంటీర్, గూట్లపాడు

ప్రాణాలు నిలబెట్టారు



ఆకివీడు: మా ప్రాంతంలోని వలంటీర్ వెంకటేశ్వరమ్మ అందిస్తున్న సేవలు మరిచిపోలేము. కరోనా సమయంలో ఆమె చేసిన సేవలే మా ప్రాణాలు నిలబెట్టాయి. కరోనాతో బాధపడుతున్న మా ఇంటికి వచ్చి పరీక్షలు చేయించి, వ్యాధి నిర్ధారణ కావడంతో ఇంటి వద్దే (హోం క్వారంటైన్) ఉంచి మందులు క్రమం తప్పకుండా అందజేశారు. సకాలంలో మందులు వేయడంతో భార్యా భర్తలమిద్దరమూ ప్రాణాలతో నిలబడి ఉన్నాము. కూలి పని చేసుకుని జీవిస్తున్నాము. మాకు ప్రభుత్వ పరంగాని, ఇంకేవిధమైన సహాయం, సహకారం కావాలన్నా మా వలంటీరే చూస్తోంది. ప్రస్తుతం ఇద్దరమే నివశిస్తున్నాము. మాకు ప్రభుత్వ పథకం చేయూత అందుతుంది.

–తొంటా భవాని, వెంకట సుబ్బారావు, కుప్పనపూడి, ఆకివీడు మండలం

వలంటీర్లపై పవన్‌కు ఎందుకంత అక్కసు



భీమవరంలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందచేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్



భీమవరం అర్బన్: కొమరాడలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న దృశ్యం



ఆకివీడు: ధ్రువపత్రం అందజేస్తున్న నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి



ఉండి:మహదేవపట్నంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రజలకు విశిష్ట సేవలు అందిస్తున్న వలంటీర్లపై జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఎందుకంత అక్కసు వెళ్లగక్కుతున్నారో అర్థం కావడం లేదని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. వలంటీర్లపై పవన్ వ్యాఖ్యలు చాలా దారుణమన్నారు. గతంలో చంద్రబాబు కూడా వలంటీర్ల వ్యవస్థపై అనుచితంగా మాట్లాడారని అన్నారు. రాష్ట్రంలో వలంటీర్ల సేవలను ప్రజలు గుర్తించారని, ఆ విషయాన్ని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలో 5, 17, 31 వార్డులలో జరిగిన క్యాంపుల్లో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లు అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా వలంటీర్లు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రతి ఇంటికి తిరిగి ఆ ఇంట్లో ఉన్న వ్యక్తుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుని ప్రభుత్వానికి అందించే వారని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రతినెల ఒకటో తేదీన తెల్లవారుజాము 5 గంటలకు ఇంటికి వెళ్లి వృద్ధులకు పింఛన్ అందిస్తున్నారని, ఆ సమయంలో లబ్ధిదారులు తమ ఇబ్బందుల దృష్ట్యా ఇతర ప్రాంతాల్లో ఉన్నప్పటికీ అక్కడికి కూడా వెళ్లి పింఛన్ ఇస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం నవరత్న పథకాలు అమలు చేస్తుంటే రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని చంద్రబాబు ఎద్దేవా చేశారని, ఇప్పుడు తాను అధికారంలోకి వస్తే జగన్‌ను మించి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని చెప్పంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ అయితే తామంతా పన్ను చెల్లిస్తున్న నేపథ్యంలో పేదలకు ఎందుకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రశ్నిస్తున్నారని, దీని బట్టి చూస్తే పేదలకు మేలు జరగడం, వారు సంతోషంగా ఉండటం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు సహించలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. నిత్యం ప్రజల కోసం పనిచేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రానున్న ఎన్నికల్లో ప్రజలు పూర్తిగా మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్, జేసీఎస్ కన్వీనర్లు నల్లం రాంబాబు, గాదిరాజు తాతరాజు, చెల్లబోయిన సూర్యప్రకాష్, నాయకులు అల్లూరి రాజేష్, ముల్లి నర్సింహమూర్తి, వేంద్ర విజయదుర్గ, అల్లూరి నాగవల్లి, పాలవెల్లి మంగ, కందికట్ల ఎడ్వర్డ్, రాంబాబు, కొట్టి కుటుంబరావు, మానేపల్లి నాగేశ్వరరావు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్ వ్యవస్థతో ప్రజల వద్దకే పాలన

వీరవాసరం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బడుగు, బలహీనవర్గాల సంక్షేమంతో బాటు అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. కొణితివాడలో మంగళవారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ సచివాలయ, వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజల వద్దకే పాలను తీసుకువచ్చిన గొప్ప నాయకుడు సీఎం వైఎస్ జగన్ అని అన్నారు. వలంటీర్ వ్యవస్థను చూసి పవన్ కళ్యాణ్ కుళ్లుకుంటున్నారని దీంతో లేనిపోని ఆవాకులు, చవాకులు మాట్లాడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. కరోనా సమయంలో వలంటీర్లు ఎందరో ప్రాణాలను కాపాడి అందరి చేత తశభాష్ అనిపించుకున్నారని గుర్తు చేశారు. వడ్డీగూడెం గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన లబ్ధిదారులకు కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గూడూరు ఓంకారం, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, బిశెట్టి లక్ష్మి,సైధు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి

భీమవరం అర్బన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతి కుటుంబానికి మంచి చేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో దాసి రాజు కోరారు. మండలంలోని కొవ్వాడ అన్నవరం, కొమరాడ గ్రామాలలో మంగళవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో లబ్ధిదారులకు కుల, ఆదాయ తదితర ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. జిల్లా ఎంపీపీ ఛాంబర్ సంఘం అధ్యక్షులు ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజు మాట్లాడుతూ నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. అనంతరం వివిధ సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వై.రవికుమార్, ఎంపీడీవో కె. వెంకటలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు, సర్పంచ్ రాట్నాల రామకృష్ణ స్వామి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ఎంతో మేలు

కాళ్ల:జగనన్న సురక్ష కార్యక్రమం ద్వార ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఎంపీడీవో స్వాతి, తహసీల్దార్ కృష్ణారావు తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం మండలంలో వేంపడు, దొడ్డనపుడి గ్రామాల్లో మంగళవారం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరమల్లు బోసు, వేగేశ్న సుమన్, వీరమల్లు గంగయ్య, గుండా సాయి, యిర్రింకి వీర్రాఘవులు, పార్టీ నాయకులు, ఆయా శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మేలు చేసేందుకే జగనన్న సురక్ష

ఆకివీడు: ప్రజలకు నూరు శాతం మేలు జరిగే విధంగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను) చెప్పారు. స్థానిక సచివాలయం–2లోనూ, చెరుకుమిల్లి గ్రామాల్లో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ధ్రువపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న న్న, అందే రాజబాబు, తిమ్మారెడ్డి మాధవి, కమిషనర్ జీ.కృష్ణ మోహన్, సర్పంచ్ నందమూరి ప్రకాశం, మండల పరిషత్ వైస్‌చైర్మన్ సైదాల సూర్యనారాయణమూర్తి, ఉప సర్పంచ్ కుంచంపూడి వర్మ, ఎరిచర్ల సాంబర్లిన్, సాల్మన్‌రాజు, కుర్రెళ్ల మాణిక్యాలరావు, కార్యదర్శి ఆనంద్, వలంటీర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో మరింత సంక్షేమం

ఉండి: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందుతాయని మండల ప్రత్యేకాధికారి, జిల్లా కోఆపరేటివ్ అధికారి ఎం రవి కుమార్ అన్నారు. మంగళవారం ఉండి మండలం మహదేవపట్నంలోని రెండు సచివాలయాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వనిమా సుబ్బలక్ష్మీ, ఉపసర్పంచ్ ముదునూరి సుబ్బరాజు, వైస్ ఎంపీపీ గుత్తుల కనక మహాలక్ష్మీ, బాలం తులసీ, బొక్కా శ్రీనివాస్, భాను, ఎంపీడీవో ఏవీ అప్పారావు, ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ ఎస్ వీఎస్ నాయుడు, కార్యదర్శి కే పవన్‌కుమార్, ఈవోపీఆర్‌డీ కే కొండలరావు, మండల వ్యవసాయాధికారి బీ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

కోరుకొల్లులో జగనన్న సురక్ష

పాలకోడేరు: పాలకోడేరు మండలం కోరుకోల్లు గ్రామంలోని గ్రామ సచివాలయం నందు సచివాలయ పరిధిలోని కోరుకొల్లు, మైప గ్రామాలకు సంబంధించిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంతెన యోగీంద్ర బాబు మాట్లాడుతూ ప్రజలకు మరిన్ని సేవలు చేయాలనే ఆశయంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు ఎంపీడీవో నూకల మురళీ గంగాధరరావు, డిప్యూటీ తహసీల్దార్ శివకృష్ణ, హౌసింగ్ డీఈ శివరామరాజు, హౌసింగ్ ఏఈ నరసింహారావు, తిరుపతిరాజు పాల్గొన్నారు.

సాలిపేటలో చోరీ

ఆకివీడు: ఇంట్లో ఎవరూ లేని సమయంలో తాళం బద్దలకొట్టి దొంగతనానికి పాల్పడిన సంఘటన స్థానిక సాలిపేటలో జరిగింది. ఈ నెల 8వ తేదీన ఇంటికి తాళం వేసి యజమాని సుందాపు ధనరాజు కుటుంబంతో సహా ఊరు వెళ్లారు. గుర్తు తెలియని వ్యక్తులు తాళం బద్దలకొట్టి బీరువాలోని 4 కాసుల బంగారం, రూ.80 వేలు నగదును దోచుకుపోయారని మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై ఆకివీడు రూరల్ సీఐ గీతా రామకృష్ణ పరిసరాలను పరిశీలించారు. ధనరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై సత్యనారాయణ తెలిపారు.

కార్యదర్శి, ఉపసర్పంచ్‌పై ఫిర్యాదు

పాలకోడేరు: గొల్లలకోడేరు గ్రామంలో ఉప సర్పంచ్ అండదండలతో పంచాయతీ కార్యదర్శి పరిపాలన సాగిస్తున్నారని ఐదుగురు వార్డు సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు వారు చేస్తున్న అనుచిత కార్యక్రమాలపై విచారణ జరిపించాలని కోరుతూ పశ్చిమగోదావరి జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. 90 రోజులకు పంచాయతీ బోర్డు సమావేశం నిర్వహించాల్సి ఉండగా 97 రోజులకు నిర్వహించారని పేర్కొన్నారు. తప్పుడు విధానంలో అజెండా తయారు చేసి, తమతో సంతకాలు చేయించుకున్నారని, తాము అవగాహన లేకుండా సంతకాలు చేశామని వారు వివరించారు. తమకు సకాలంలో అజెండాలు అందజేయకుండా ఒకరోజు ముందు మాత్రమే పంపిస్తున్నారని దాంతో అజెండాలో అంశాలను అర్థం చేసుకోవడానికి, చర్చించడానికి సమయం చాలడం లేదన్నారు. ఉపసర్పంచ్‌కు రాజకీయ, ఆర్థిక లాభం చేకూర్చే పనులను అజెండాలో పెడుతూ తీర్మానాలు చేయిస్తున్నారని ఆరోపించారు. కావున తగు విచారణ జరిపి పంచాయతీ కార్యదర్శిపైనా, ఉపసర్పంచ్‌పైనా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

యువతి అదృశ్యం

వీరవాసరం : వీరవాసరం గ్రామానికి చెందిన యువతి అదృశ్యంపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పి.రమేష్ మంగళవారం తెలిపారు. అండలూరు గ్రామానికి చెందిన కొమ్ము సుస్మిత ఈనెల 10వ తేదీ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో అమ్మమ్మ రాపాక దానమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. యువతి ఆచూకీ ఎవరికైనా తెలిసినట్లయితే వీరవాసరం పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

పంట కాలువలోకి ఆటో బోల్తా

భీమవరం అర్బన్ : భీమవరం మండలంలోని రామాయణపురం గ్రామంలో యనమదుర్రు డ్రెయిన్‌పై ఉన్న వంతెనపై నుంచి మంగళవారం రాత్రి ఆటో బోల్తా పడి పక్కనే ఉన్న పంటకాలువలో పడింది. ఆటోలో ప్రయాణిస్తున్న 11 మందిని స్థానికులు స్పందించి వెంటనే రక్షించడంతో సురక్షితంగా బయటపడ్డారు. వంతెనకు అప్రోచ్ లేకపోవడంతో రామాయణపురం, గొల్లవానితిప్ప గ్రామాలకు దగ్గర మార్గం కావడంతో ఆటోలు, మహీంద్ర వ్యాన్‌లు ఈ మార్గం గుండా రాకపోకలు సాగించడంతో ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు చెబుతున్నారు.

ఇరువురి అరెస్ట్

పాలకోడేరు: వ్యక్తి బలవన్మరణానికి కారణమైన ఇరువురు వ్యక్తులను మంగళవారం అరెస్టు చేసినట్లు పాలకోడేరు హెడ్ కానిస్టేబుల్ నాగరాజు తెలిపారు. విస్సాకోడేరు గ్రామానికి చెందిన పి. రాజేష్ కుమార్ (45) తన పూచీకత్తుతో అప్పులు తీసుకున్న ఉమ్మడిసింగ్ ఏసుబాబు, కలిదిండి శ్రీనివాసరాజు వాటిని తిరిగి చెల్లించక పోవడంతో అప్పుల బాధ తట్టుకోలేక ఇటీవల ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దీనిపై రాజేష్ కుమార్ భార్య జయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాలకోడేరు పోలీసులు ఈనెల 10 తేదీన కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా రాజేష్‌కుమార్ ఆత్మహత్యకు కారణమైన భీమవరం పట్టనానికి చెందిన ఏసుబాబు, శ్రీనివాసరాజులను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వ్యక్తిపై దాడి

పాలకోడేరు: ఫైనాన్సు సంస్థకు అడ్రస్సు చెప్పినందుకు గొరగనమూడి గ్రామానికి చెందిన వెంకటేష్ తనను కొట్టి గాయపరిచాడంటూ ఇదే గ్రామానికి చెందిన నాగసాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పాలకోడేరు ఏఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేసినట్లు మంగళవారం తెలిపారు. భీమవరం పట్టణంలోని ఒక ఫైనాన్సు సంస్థ వద్ద వెంకటేష్ అప్పు తీసుకున్నాడని ఫైనాన్సు సంస్థల్లో పనిచేసే వ్యక్తులు సోమవారం గ్రామానికి వచ్చి వెంకటేష్ అడ్రస్ కోసం ఆరా తీయగా నాగసాయి అతని అడ్రస్సు చెప్పడంతో ఆగ్రహించి తనపై దాడి చేసి గాయపరిచాడని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.